# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 10 జూన్ 2025 | ■ 11 పేజీలు




ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను

## కలిసిన మంత్రి వివేక్

రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్వెంకటస్వామి తన సతీమణి సరోజ, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాలు కలిశారు. సోమవారం ఢిల్లీలో వారిని కలి సి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించినందుకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ రా ష్ట్రంలో పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చే యాలని, రానున్న కార్పొరేషన్, మున్సిపాల్టీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా పని చేయాలని ఖర్గే సూచించినట్లు తెలిపారు.




# కష్టపడండి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

- సన్నాహక సమావేశంలో దిశా నిర్దేశం చేసిన ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్
- పాల్గొన్న ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ కాంగ్రెస్ శ్రేణులు

కాంగ్రెస్ శ్రేణులు ఐక్యమత్యంతో పనిచేయాలని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెల్లాలని టిపీసీసీ పరిశీలకులు రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.కార్యకర్తలు బాగా కష్టపడి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్‌లో నిర్వహించిన సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశానికి ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాలకు చెందిన కార్యకర్తలు హాజరయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు.


వివరాలు 11వ పేజీల్లో


## మావోయిస్టు పెద్దన్నా.. నీకు మరణం లేదన్నా

- అడవిలో నేల రాలిన ఎర్ర మందారానికి అశ్రు నయనాలతో కన్నీటి వీడ్కోలు
- ముగిసిన మావోయిస్టు అగ్రనేత అడెల్లు అంత్యక్రియలు
- ఆపరేషన్ కగార్ ఆపి.. చర్చలు జరపాలి : బోథ్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత మైలారపు ఆడెల్లు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్‌కౌటర్‌లో మృతి చెందాడు. స్వగ్రామమైన పొచ్చేర గ్రామంలో సోమవారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. దాదాపు 30 ఏళ్ల క్రితం ఇంటిని విడిచి అడవి బాట పట్టిన అడెల్లు మృతదేహన్ని కడసారి చూసేందుకు వివిధ జిల్లాలు, గ్రామాల నుండి అభిమానులు మావోయిస్టు సానుభూతిపరులు, వందలాది త్రరలివచ్చారు.




10


## వాళ్లతో ఇక నాకు పనిలేదు

- కార్యకర్తలే నా బలం బలగం
- కట్టె కాలే వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా
- పదవులు వచ్చాయని ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఊరుకునేది లేదు
- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు




11


## పేదింటి కలలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- నర్సాపూర్(బి)లో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్
- అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు
- లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందచేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే సభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్

ప్రతి పేద వాడి కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.సోమవారం ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్ (బి) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేసి మాట్లాడారు.

## ఆదిలాబాద్‌లో ఈదురుగాలుల బీభత్సం





## టిపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్


వివరాలు 11లో





## 'ఇందిరా మహిళా శక్తి'తో
# ఆర్థికాభివృద్ధికి కృషి

### కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)** మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతతో కూడుకున్న విషయమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, ప్రభుత్వ పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయాలనీ, అక్టోబర్ 2 నాటికి ప్రారంభించేందుకు అవసరమైన స్థలాలను కలెక్టర్లు వెంటనే గుర్తించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల పనులను నవంబర్ లోపు పూర్తిచేయాలని ఆమె సూచించారు. అలాగే, అంగన్వాడీలు జూన్ 11న పునఃప్రారంభం కావడంతో చిన్నారులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని, 'అమ్మమాట – అంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని కోరారు. కొత్తగా అంగన్వాడీలు నిర్మించేందుకు స్థలాల ఎంపిక చేయాలన్నారు. బడిబాట కార్యక్రమంపై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. పాఠశాలల ప్రారంభ రోజునే యూనిఫాం పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే 90 శాతం యూనిఫాంల స్టిచింగ్ పూర్తయ్యిందని తెలిపారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమం అమలుతో జిల్లాలో ఇప్పటివరకు 1,460 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరారని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమయ్యే రోజునే 48,874 మంది విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ చేయాలని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణానికి సంబంధించిన పనులు అనంతపేట సమీపంలో వేగంగా సాగుతున్నాయని, ఇటీవలే రాష్ట్ర మంత్రి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఎస్టీ మహిళలు, మారుమూల ప్రాంత మహిళలు స్వయం సహాయక బృందాల్లో తక్కువగా ఉన్న నేపథ్యంలో కొత్త సభ్యుల చేర్పు కోసం గ్రామ పంచాయతీ స్థాయిలో సమీక్ష జరుపుతున్నామని కలెక్టర్ వివరించారు.

---

## ఉద్యోగాలు ఇప్పిస్తానని
# మోసం చేసిన వ్యక్తిపై కేసు



**ఆదిలాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)** ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించినపై వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ అన్నారు. ఆయన వివరాల ప్రకారం.. జైనథ్ మండల కేంద్రానికి చెందిన నిందితుడు పోతిపల్లి ప్రశాంత్..డి ఆర్డీఓ లో ఉద్యోగం ఇప్పిస్తామంటూ పట్టణంలోని శ్రీరాం కాలనీకి చెందిన బాధితుడు పులిమామిడి కృష్ణచారి వద్ద రూ.2 లక్షల బేరానికి కుదుర్చుకొని రూ. లక్ష వసూలు చేసి మోసం చేశాడు. దీంతో బాధితుడు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఫిబ్రవరిలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సీఐ విచారణ చేపట్టి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో నిందితుడిపై మోసపోయిన వారు ఇంకా ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సీఐ పేర్కొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**ఆదిలాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఫిర్యాదుదారులు ఆందోళన చెందవ ద్దని, అందరికీ న్యాయం జరిగేలా చేస్తామని ఆమె భరోసా కల్పించారు. సంబంధిత అధికారులు అర్జీలు పరిశీలించిన సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు.

# నానో యూరియా వినియోగంపై అవగాహన

**మందమర్రి, జూన్ 9 (ప్రభాత సమాచారం)** మండలం రైతులకు నానో యూరియా వినియోగం, ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని గుడిపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడారు. నానో యూరియా సాధారణ యూరియా బస్తాతో పోల్చినట్లయితే తక్కువ పరిమాణం కలిగి అంతే స్థాయి పోషకాలను అందిస్తుందన్నారు. తక్కువ ధరలో ఎక్కువ పోషకాల లభ్యతతో పాటు పొలానికి అందించడానికి సులువుగా ఉంటుందని, నానో యూరియా ద్రవ రూపంలో ఉండి పైపాటుగా పంటపై పిచికారి చేయటం ద్వారా తక్కువ ఖర్చుతో పాటు సమయం ఆదా అవుతుందన్నారు. అంతే కాకుండా పర్యావరణ హితంగా ఉండి భూగర్భ జల



కాలుష్యం తగ్గుతుందన్నారు. రాబోవు రోజుల్లో యూరియా కొరతను అధిగమించడానికి నానో యూరియా ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని సూచించారు. నానో యూరియా నిదానంగా మొక్కకు అందుతూ శాఖీయ ఎదుగుదలకు తోడ్పడు తుందని, తద్వారా అధిక దిగుబడికి, దిగుబడులకు తోడ్పాటు అందిస్తుందన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను
# వేగంగా పరిష్కరించండి

**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తులో పేర్కొన్న అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు నిర్లక్ష్యం కాకుండా నిర్వహించాలని సూచించారు. స్కూల్లు, హాస్టళ్ళు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనుల్లో వేగం తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖలఅధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గ్రేడింగ్ పరీక్షలు

**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లాలో తెలంగాణ జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారికి గ్రేడింగ్ పరీక్షలను సోమవారం నిర్వహించి వివిధ బెల్టులను ప్రధానం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు చేతేందర్ సింగ్ పాటియా ఆధ్వర్యంలో ఈ గ్రేడ్ పరీక్షలు నిర్వహించగా 100 మందికి గ్రేడింగ్ల ప్రకటించి బెల్టును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు స్వామి శ్రీకాంత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ఖాతాలలో 645 కోట్ల రూపాయల జమ

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూన్ 6 (ప్రభాత సమాచారం)** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 29 వేల 645 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 98 వేల 307 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 345 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110



మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్లో 1 లక్షా 55 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్లో లక్షా 98 వేల 307 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఈ సీజన్లో 78శాతం అంటే 53 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగించామన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో

# పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

**మంచిర్యాల, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన మద్దూరి అఖిల తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్, ఇంక్లైన్ బస్తి లకు చెందిన కాలనీవాసులు ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామ ప్రజలు తమ భూములు కె కె ఓపెన్ కాస్ట్ లో పోయాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన నాగుల కార్తీక్ మా తాతగారి పేరిట గల భూమిని వారసుడైన మా నాన్న పేరిట కాకుండా ఇతరులు అక్రమంగా తమ పేరిట మార్చుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన నిమ్మల బాపు తాను దివ్యాంగుడిని అని, తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నమునూరు గ్రామానికి చెందిన సల్లూరి దుర్గయ్య తాను కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపుల పూర్ గ్రామానికి చెందిన నర్నేని అస్మిత తన తండ్రి పేరిట నస్పూర్ మండలం సీతారాంపల్లి శివారులో ఉన్న భూమి ఆయన మరణించినందున తనకు వారసత్వంగా వచ్చిందని, ఇట్టి భూమిని కొందరు అక్రమంగా



ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వర్షాకాలం నేపథ్యంలో రోడ్లకు

# మరమ్మతులు చేపట్టండి

**ముథోల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలం నేపథ్యంలో గుంతలమయమైన రోడ్ల వల్ల ప్రజానికానికి ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను సోమవారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అదేశించారు. తక్షణమే నివేదికలు ఇవ్వాలని ఎక్కడైతే వంతెనలు, అవసరమో గుర్తించాలని సూచించారు.ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, ఆర్టీసీ బస్సులు, ఆటో లు నడిచేలా గుంతలు పూడ్చల న్నారు. మండలాల వారీగా పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమస్య విషయమై చర్చించారు. మరమ్మత్తులకు ఎంత అవసరమో తక్షణమే ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు.సమావేశంలో పంచాయత్ రాజ్ ఇ.ఇ. చందుజాదవ్ తో పాటు అన్ని మండలాల ఎ.ఇలు పాల్గొన్నారు.

**వారం రోజుల్లో జొన్న రైతులకు డబ్బులు....**
వారం రోజుల్లో జొన్న రైతులకు కొనుగోలు డబ్బులు ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియ జేశారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్, మార్కెటింగ్ ఎం.డి.శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనని,ఖరీఫ్ ప్రారంభం అయిన తరుణంలో రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు : ఎంపీడీవో రాజేశ్వర్

**మందమర్రి, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ స్పష్టం చేశారు. మండలంలోని అందుగులపేట గ్రామంలో సోమవారం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కదారి జీవన్ కుమార్,



హౌసింగ్ ఏఈ జోష్నా, కార్య దర్శి వీరేందర్, కాంగ్రెస్ నాయకులు రేగుంట రాజయ్య, వేముల భాస్కర్, చాంద్ పాషా, లింగాల మల్లయ్యలు పాల్గొన్నారు.

# మూడు నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ



**మంచిర్యాల, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డుదారులు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల నుండి ఈ నెల 30వ తేదీ వరకు పొందవచ్చని తెలిపారు. జిల్లాలో తలెత్తిన సాంకేతిక సమస్యలను ఈ పాస్ ఇంజనీర్ల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. తహసిల్దార్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తమ పరిధిలో రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తారని, జిల్లాలో ఇప్పటివరకు 43.35 శాతంతో 87 వేల 552 మంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ డీలర్ కానీ, కార్డుదారులు కానీ రేషన్ సన్న బియ్యం పక్కదారి మల్లించి విక్రయించినట్లయితే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ చట్టం ప్రకారం సదరు రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుదారుడు విక్రయించినట్లయితే సదరు కార్డును రద్దు పరచి క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.



# ఇద్దరు మహిళా ఎస్ఐలకు పదోన్నతి

## అభినందించిన ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
పదోన్నతితో బాధ్యతలు మరింత అధిక మవుతాయని, కేటాయించిన విధులను సక్రమంగా నిర్వ ర్తిస్తూ జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సీఐగా పదోన్నతి పొందిన ఇద్దరు మహిళ ఎస్సైలు అంజమ్మ,పద్మలకు ఎ పదోన్నతి చిహ్నం స్టార్ ను తెలంకరించి, అభినందిం చారు. ఉత్తమ పనితీరును కనబరుస్తూ, మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## ఆదిలాబాద్ జిల్లాలో 77

# కిలోల గంజాయి దహనం

**ఆదిలాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో పట్టుబడిన 77కిలోల గంజాయిని సోమవారం గంజాయి డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో నమో 14 కేసుల్లో పట్టుబడ్డ 77 కిలోల 781 గ్రాముల గంజాయిని నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి వద్ద గలమెడికేర్ సర్వీసెస్ సెంటర్ వద్ద గంజాయి దహనం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు డిసిఆర్బి డిఎస్పి నాగేందర్, డిసిఆర్బి ఎస్ఐ హకీమ్ పాల్గొన్నారు.



# రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలి



**మందమర్రి, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
సింగరేణి ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ కోరారు. ఏరియా వర్క్ షాప్‌లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏరియా వర్క్ షాప్‌లో ఫాటల్ ఫ్రీ జూన్ 2-2025 నెలగా మార్చడానికి ఉద్యోగులందరూ రక్షణతో విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో సింగరేణి సంస్థలో ఎదో ఒక చోట గనిలో ప్రమాదాలు జరిగి కార్మికుల మరణాలు సంభవిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకే గడిచిన మూడు సంవత్సరంగా ప్రతి జూన్ మాసంలో ఫాటల్ ఫ్రీ జూన్ పేరుతో ఉద్యోగుల్లో రక్షణపై అవగాహన పెంచుతున్నామన్నారు. ఉద్యోగుల రక్షణ సంస్థ బాధ్యత అని, ఉద్యోగుల రక్షణపై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని ఆయన గుర్తు చేశారు. రక్షణ అనేది ఉద్యోగి ఇంటి నుంచి ప్రారంభం కావాలని సూచించారు. ఉద్యో గులు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్, జిఎం (రక్షణ) రఘు కుమార్, ఏరియా ఎజిఎం (ఈ అండ్ఎం) వై వెంకట రమణ, ఏరియా రక్షణాధికారి మాటూరి రవీందర్, పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**





**మంచిర్యాల, జూన్ 9 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయితీ రాజ్ కార్యదర్శి లోకేష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణి, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బడి వయసు ఉన్న ప్రతి ఒక్కరు పాఠశాలలలో ఉండే విధంగా కృషి చేయడం జరుగుతుందని, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలను విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరుగుతుందని, అంగన్వాడీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు చేరే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు శిక్షణ అందించడం జరిగిందని, పాఠశాలలలో పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించడంతో పాటు బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహాలలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద వంటశాలల నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలను సందర్శించి పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలపై పర్యవేక్షించాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్లు, వివిధ సంఘాల నాయకుల సమన్వయంతో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 వేలమంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 30.24 లక్షల పాఠశాల విద్యార్థులకు యూనీఫార్మ్ తయారు చేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, ఇప్పటి వరకు 12 లక్షల 83 వేల దుస్తులు తయారు చేయడం జరిగిందని, పాఠశాలల ప్రారంభానికి ఒక జత దుస్తులు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని తెలిపారు. 110 కోట్ల రూపాయల వ్యయంతో 22 ఇందిరా మహిళా భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలతో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు 6 నుండి 10 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించాలని, రహదారులకు సమీపంలో ఉండేలా చూడాలని, మాసాంతం లోపు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి వివాదాలు లేని భూములలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి అక్టోబర్ 2వ తేదీలోగా ప్రారంభించేలాగా చర్యలు తీసుకోవాలని, వచ్చే 10 రోజులలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని తెలిపారు. మార్చి 1వ తేదీ నుండి దివ్యాంగులకు యు. డి. ఐ. డి. ద్వారా ధ్రువపత్రం అందజేయడం జరుగుతుందని, 21 దివ్యాంగ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ సంఘాలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, సమావేశాలు నిర్వహించి మారుమూల అటవీ గ్రామాల మహిళలను ప్రోత్సహించాలని,నవంబర్ 19వ తేదీలోగా నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెర్ప్ ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను తరచుగా సందర్శించి పిల్లల సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించాలని, పిల్లలకు అందుతున్న పౌష్టిక ఆహారాన్ని పరిశీలించాలని తెలిపారు. అంగన్వాడి పాఠశాలల ప్రారంభం రోజున ఎగ్ బిర్యానీ పెట్టడం జరుగుతుందని, విద్యార్థులు తల్లిదండ్రులతో హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను అంగన్వాడీలలో కల్పించడం జరుగుతుందని, అద్దె భవనాలలో కొనసాగుతున్న 1000 అంగన్వాడీ కేంద్రాలను సొంత భవనాలలోకి మార్చేందుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని, బడి బయట, మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పురోగతిలో ఉందని, త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి యాదయ్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**






**మంచిర్యాల, జూన్ 9 (ప్రభాత సమాచారం)** నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.నూతన బూత్ స్థాయి అధికారులకి శిక్షణ అందించాలని ,బూత్ స్థాయి అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు / ఒప్పంద ఉపాధ్యాయులు / అంగన్వాడి టీచర్లు / ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న ఇతర శాఖల ఉద్యోగులను ఎంపిక చేయాలని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లు మాత్రమే ఉండాలని, ఎక్కువగా ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ఈనెల 25వ తేదీ నుండి గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించాలని, వారు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, 25వ తేదీ వరకు గుర్తింపు కార్డులు అందించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, బూత్ స్థాయి అధికారుల నియామకంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మోదీ పాలన స్వర్ణ యుగం!

**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)** మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలన ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకిత భావాలకు ఒక ‘స్వర్ణయుగం’ అని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రామ్నాథ్ పేర్కొన్నారు. సోమవారం నిర్మల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోదీ 11 ఏళ్ల స్వపరిపాలన, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పాలనలో భారత్ అభివృద్ధి, స్వావలంబన వైపు వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు. దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం ద్వారా భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబర్?-1గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. “నాయకత్వం స్పష్టంగా ఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు- సేవ, భద్రత, సుపరిపాలనలో కొత్త రికార్డులు సృష్టించబడతాని మోదీ ప్రభుత్వం నిరూపించింది” అని రావుల రామ్నాథ్ పేర్కొన్నారు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు వేల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి తీసుకువచ్చి అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్,సుంకరి సాయి,జైల లింగం, జాప ప్రసాద్, తోట సత్యనారాయణ, ముప్పిడి రాకేష్, గవస్కర్, రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## తడి-పొడి చెత్త వేరుపై అవగాహన

**బెల్లంపల్లి, జూన్ 9 (ప్రభాత సమాచారం)** 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిరాటంకంగా సా గుతుంది. అందులో భాగంగా పురపాలక సం ఘంలో ప్రతి వార్డులో తడి-పొడి చెత్త వేరు చేసే కార్యక్రమంపై బస్తీ వాసులకు అవగాహన కార్య క్ర మం సాగుతోంది. బెల్లంపల్లి బస్తీలో తడి -పొడి చెత్త వేరు చేయడంపై మహిళలకి అవగాహన కల్పించారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

**ఆసిఫాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)** బడి బయట పిల్లలు, బడి ఈడు పిల్లలు తప్పకుండా ప్రభుత్వ గిరిజన పాఠశాలలో చేర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి చిరంజీవి అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పలు గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వేశ్వర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

**వాంకిడి:** మండలంలోని ఇందాని, తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిమానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఈవో శివచర ణ్ సూచనలు ఇచ్చారు. సీఆర్పీ సందీప్, ఉపాధ్యాయులు ఉన్నారు.



**సిర్పూర్(యు):** మండలంలోని మహగాం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని తుమ్రిగూడ,మహగాం, కోడ్డిగూడ,లీగూడ, పాటేల్‌గూడ,పాములవాడ తదితర గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని మహగాం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆత్రం రమా పరిశీలించారు. కార్యక్రమంలో మహగాం ఎస్‌సీఆర్పీ మండాడి గాగ్రు, ఉపాధ్యాయులు కోట్నాక పాండురంగ్, కోవ నారాయణ్,మంజుల, అరివింద్, జయశ్రీ, రాజేశ్వర్, క్రిష్ణకుమార్ పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో 702 కోట్ల రూపాయల జమ



మంచిర్యాల, జూన్ 9 (ప్రభాత సమాచారం) జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 31 వేల 702 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 99 వేల 383 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాల్లో 360 కోట్ల 10 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్ లోని 68 మిల్లులకు, పెద్దపల్లి లోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించి ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్లో 1 లక్షా 55 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్లో 1 లక్షా 99 వేల 383 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఈ సీజన్లో 78 శాతం అంటే 54 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరిగిందని తెలిపారు.

## ఉపకరణాల కోసం దరఖాస్తుల స్వీకరణ

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, జూన్ 9 (ప్రభాత సమాచారం) అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం.సి.ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో https://tgobmms. cgg gov.in లో ఈ నెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

మంచిర్యాల, జూన్ 9 (ప్రభాత సమాచారం) జిల్లాలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమష్టిగా కృషి చేద్దామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదు అని, ఎవరైతే 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఉచిత నెంబర్ 1098 లో సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బాల కార్మిక



వ్యవస్థ నిర్మూలనకు అందరూ సమష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్ ఓ. రామ్మోహన్, డిసిపిఓ ఆనంద్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ పాల్గొన్నారు.



## భూభారతి రైతు సదస్సులో ఎమ్మెల్యే స్థానిక ఫోటో ఎక్కడ..?

ఖానాపూర్, జూన్ 9 (ప్రభాత సమాచారం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు వారి భూ సమస్యలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి గ్రామంలో భూభారతి రైతు సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించటంతో ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలు మండల అధికారులు పెడుతుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై రైతు భూభారతి సదస్సులో వాల్ పోస్టర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఫోటోలు ఉన్నాయి. కానీ స్థానిక ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ వాల్ పోస్టర్లో ఫోటో లేక పోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇదేంటీ వాపోయారు. ఎమ్మెల్యే ఫోటో ఎందుకు పెట్టలేదు అని ఖానాపూర్ తహసీల్దార్ నువివరణ కోరగా నాకు తెలియదు పై అధికారులను తెలుపమని అన్నారు. అధికార పార్టీలో ఉండి, రాష్ట్ర ఎమ్మెల్యే ఫోటో రాష్ట్ర పథకాలలో లేకపోవడం ఏంటి అని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు విచారణలో పడ్డారు.



## విద్యతోనే భవిష్యత్తు

ఆసిఫాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం) విద్యతోనే భవిష్యత్తు మెరుగు పడుతుందని ఏటీడీవో చిరంజీవి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆసిఫాబాద్ మండలం మాదిగల ఆశ్రమ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పలు గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి విద్యపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయ న మాట్లాడుతూ బడి బయట పిల్లలను తప్పకుండా ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఇంగ్లీష్ బోధన చేయడం జరుగుతుందని దీంతోపాటు భోజన వసతి కల్పిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విశ్వేశ్వర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒలంపిక్‌లో మెడల్స్ సాధించాలి

ఆదిలాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం) రోజు ప్రాక్టీస్ చేస్తూ ఉంటేనే పథకాలు సాధించగలమని, ఒలింపిక్ క్రీడల్లో జిల్లా క్రీడాకారులు మెడల్స్ సాధించాలని ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో సహా టైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన క్రీడాకారులకు బెల్టులు, ప్రశంస పత్రాలు అందించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి సెలవు దినంలో అదిలాబాద్ వాసులకే కాకుండా చుట్టుపక్కల మండల స్థాయిగాని, గ్రామస్థాయి నుండి గాని నేర్చుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్క క్రీడాకారునికి టైక్వాండో ఉచిత శిక్షణ ఇస్తామని టైక్వాండో మాస్టర్ వీరేష్ తెలపడం అభినందనీయం గోవర్ధన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పోరెడ్డి పార్థసారధి, మాస్టర్ వీరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్, ఆఫీస్ సెక్రటరీ శృతి, కోశాధికారి సీనియర్ కోచ్ శివ ప్రసాద్, మాధవి, రాథోడ్ వనిత తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీల అర్జీలను పెండింగ్ పెట్టొద్దు

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



ఉట్నూర్, జూన్ 9 (ప్రభాత సమాచారం) గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి అందించే అర్జీలను పెండింగ్ పెట్టద్దనీ ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా సూచించారు. సోమవారం ఉట్నూర్ లోని ఐటీడీఏ కార్యాలయంలో పీఓ ఛాంబర్ లో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను పీఓ స్వీకరించారు. జైనూర్ మండలం జంగావ్ గ్రామానికి చెందిన తొడసం దానరాజ్ తనకు ఆర్థిక సహా యం కొరకు, లింగపూర్ మండలం పిల్లతండా గ్రామానికి చెందిన శశికాంత్ తనకు ఉన్నత చదువుల కోసం ల్యాప్ టాప్ అందించాలని, నార్నూర్ మండలం తడిహత్నూర్ గ్రామానికి చెందిన విద్య రాణి తనకు బోర్ వెల్ మంజూరు కొరకు, దస్తురాబాద్ మండలం బుక్తపూర్ గ్రామానికి చెం దిన అనసూయ ఏఎన్ఎం ఉద్యోగం ఇప్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని గిరిజనులు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దర్బార్లో 217 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఏపిఓ పీవీటిజీ మెస్రం మనోహర్, పిఏచ్ ఓ సందీప్ కుమార్, ఏడిఎంఏచ్ ఓ కుడిమేత మనోహర్, ఏఓ దామోదర స్వామి, మేనేజర్ శ్యామల, డిపిఓ ప్రవీణ్, జేడీఎం భూషణం పాల్గొన్నారు.

# పోల్ టాక్స్ విధానాన్ని రద్దు చేయాలి

**ఆసిఫాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
నూతనంగా అమలుపరుస్తున్న పోల్ టాక్స్ విధానాన్ని రద్దు చేయాలని ఐ ఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకే ష్ , టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరోజ్ గార్డెన్‌లో జిల్లాలోని కేబుల్ ఆపరేటర్ యూనియన్ సమావేశంలో హాజరై వారు మాట్లాడాతూ నూతన పోల్స్ టాక్స్ విధానంతో కేబుల్ ఆపరేటర్లకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థలో కేబుల్ ఆపరేటర్లు కొట్టుమిట్టాడుతూ జీవనం కొనసాగిస్తున్నారని నూతన పాలసీల ద్వారా వారు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని అభిప్రాయపడ్డారు. కేబుల్ ఆపరేటర్లకు కేబుల్ వైర్ సవరణ కొరకు సమయం ఇవ్వాలని, కేబుల్ ఆపరేటర్లకు క్యాటగిరి 1 క్రింద గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేబుల్ ఆపరేటర్లకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించి కేబుల్ ఆపరేటర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యలపై త్వరలో కార్యాచరణ రూపొందించి ఉద్యమించడం జరుగుతుందన్నారు.

**కేబుల్ ఆపరేటర్ల హడక్ కమిటీ ఎన్నిక..**
కేబుల్ ఆపరేటర్ల హడక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేబుల్ ఆపరేటర్ సం ఘం ముఖ్య సలహాదారులుగా అల్లూరి లోకే ష్ , అబ్దుల్ రహమాన్ , కన్వీనర్ గా సాజిద్ , కో కన్వీనర్‌గా జంగోని అశోక్ గౌడ్ , సభ్యులుగా అబ్దుల్ వహీద్ ఖాన్, దిలీప్ , కిరణ్ , స్వప్న , సంపత్ , జమీల్, సాయికృష్ణ , నగేష్ లను ఎన్నుకున్నారు.

అర్జీలను పరిష్కరించాలి
**ఆసిఫాబాదn, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆర్డీవో లోకేశ్వర్‌రావు కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.



## అరుణాచలం రామేశ్వరానికి
# బస్సు సదుపాయం

**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ డిపో ద్వారా ప్రయాణికుల కోసం నిర్మల్ నుండి రామేశ్వరానికి సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పండరి తెలిపారు. నిర్మల్ నుండి అరుణాచలం, పలని, మధురై, పాతల శెంబు, రామేశ్వరం ధనుష్కోడి యాత్రలకు బస్సు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. రామేశ్వరం వరకు బస్సు వెళ్లి తిరిగి అరుణాచలం గిరి ప్రదక్షిణ దర్శనం చేయించుకుని నిర్మల్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. ప్రయాణపు తేదీఛార్జి వివరాలకు 995 9226003, 8328021517, 7382842582 సంప్ర దించాలని తెలిపారు. అలాగే 36 మంది ప్ర యణికులు ఉంటే ఎక్కడికైనా బస్సు సౌకర్యం కలిపి స్తామని డిపో మేనేజర్ తెలిపారు. భోజన వసతి కల్పించడం జరుగుతుందని ఆసక్తి గల ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సర్కార్ బడిలో సకల సదుపాయాలు



**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
సర్కారు బడిలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించడం జరిగిందని ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుకారం ఉపాధ్యాయులు పి గజ్జరం అన్నారు. సోమవారం మామడ మండలంలోని పరిమండల్ లక్ష్మణ చందా మండలంలోని వడ్దాల్ తండా గ్రామాల్లో బడిబాట కింద ప్రచార నిర్వహించి గిరిజన పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల పిల్లలకు నాణ్యమైన భోజనం విద్య ఆటలు స్వయంకృతి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత దూప్ సింగ్ శకుంతల స్మిత పాల్గొన్నారు

## మార్కెట్ షెటర్ల కేటాయింపులో
# అర్హులకు అన్యాయం చేయండి



**బెల్లంపల్లి, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ సముదాయం షెటర్ల కేటాయింపుల్లో అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ వర్గం బృందం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు ఫిర్యాదు చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ నూతన భవన సముదాయంలోని షెటర్ రూములు నిబంధనలకు విరుద్ధంగా కేటాయించారని, షెటర్ రూములను లబ్దిదారులకి లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

# పారిశుద్ధం మెరుగుపరచాలి : డిఎల్పిఓ ధర్మరాణి



**మందమర్రి, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి ప్రజారోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనివ్వలని డివిజనల్ లెవెల్ పంచాయతీ అధికారి ధర్మారాణి ఆదేశించారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ సోమవారం సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రస్తుత వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని గ్రామంలోని నాలీలలో పేరుకు పోయిన పూడిక తీయాలని, అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ కి తరలించాలని సూచించారు. అంతే కాకుండా గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గుంతలు ఏర్పడిన చోట వెంటనే పూడ్చేయాలనీ, ఆయిల్ బాల్స్ తయారు చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎం సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కె ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# అర్జీలను పరిష్కరించాలి



**ఆసిఫాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆర్డీవో లోకేశ్వర్‌రావు కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో జీలుగ విత్తనాలు

**మందమర్రి, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని రైతులకు జీలుగ విత్తనాలు సబ్సిడీపై అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘ భవనాన్ని సోమవారం సందర్శించి మాట్లాడారు సహకార సంఘం కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, 30 కిలోల బస్తా ధర 2137.50 రూ. ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపి, ఆధార్ జిరాక్స్ కాపి తో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.






## సింగరేణి ఆసుపత్రిలో
# మందుల కొరత

**బెల్లంపల్లి, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
కార్మికులకు అవసరమైన సరిపడా ఔషధాల సరఫర చేయాలనీ ఏఐటీయూసీ నేతృత్వంలో బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకట స్వామి, కార్యదర్శిలు ఎస్ తిరుపతి, దాగం మల్లేష్ మాట్లాడారు. సింగరేణి సంస్థలో కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతినెల సరఫరా చేసే ఔషధాలు సరిపడ లేనందున ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గత రెండు నెలలు కార్మికులకు ఔషధాలు అందించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలో వేల కోట్ల లాభాలు అర్జిస్తున్న కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు పదవీ విరమణ కార్మికులకు ప్రతినెల దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన ఔషధాలు అందడం లేదని మండిపడ్డారు. 2 నెలలుగా పూర్తిస్థాయిలో సరఫరా లేక కార్మికులు, రిటైర్డ్ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆసుపత్రిలో నెలకొన్న మందుల కొరతను పలు దఫాలుగా యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన నేటికి ఆ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఔషధాలు పూర్తిస్థాయిలో సరఫరా లేకపోవడం వల్ల నెలకు ఇవ్వాల్సిన ఔషధాలను 10 రోజులకు కుదించి ఇస్తున్నారని వెల్లడించారు. దీనివల్ల సరిపడ మందుల అందక కార్మికులు అనారోగ్య బారిన పడుతున్నారని మండిపడ్డారు. దూర ప్రాంతాల నుండి పదవి విరమణ పొందిన కార్మికుకి 10 రోజులకోసారి, 5 రోజులకు ఒకసారి ఔషధాలు ఇస్తున్నారని తెలిపారు. దీనివల్ల కార్మికులు పదవి విరమణ పొందిన కార్మికులు తీవ్ర ఇబ్బందులకు ఆందోళనలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి ఔషధాలను వెంటనే పూర్తిస్థాయిలో సరఫరా చేసి కార్మికులందరికీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఏరియా హాస్పిటల్ డివైసీఎం డాక్టర్ మధు కుమార్ కు గుర్తింపు సంఘం ప్రతినిదులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, బయ్య మొగిలి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ హాస్పిటల్ ఫిట్ కార్యదర్శి దాసరి రాజా శ్రీధర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# గ్రామాలను ఖాళీ చేసే కుట్ర

**వాంకిడి, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
టైగర్ జోన్ పేరుతో అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేసేందుకు అటవీ శాఖ అధికారులు కుట్ర చేస్తున్నారని తుండు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక విజయ్ కుమార్ ఆరోపించారు. సోమవారం మండలంలోని మోకాసిగూడ గ్రామంలో టైగర్ జోన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు భార తదేశంలో మూల వాసులు ఆదివాసీలే అని. ఈ దేశాన్ని కూడా గోండు రాజులే పరిపాలించారని.. వారి మనుగడ తోనే అడవుల సంరక్షణ సాధ్యమని చెప్పుకొచ్చారు. టైగర్ రిజర్వు పరిధిలో ఉన్న 339 గ్రామాల ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా. జరిపినట్లు అటవీ అధికా రులు అబద్దపు మాటలు చెబుతున్నారని ఆరోపించారు. ఆదివాసీ గిరిజనులను అటవీ ప్రాంతంలో నుంచి వెళ్లి గొట్టే 49 జీవోను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించారు.



# 'ఇందిరా మహిళా శక్తి'తో ఆర్థికాభివృద్ధికి కృషి

**ఆసిఫాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ఇందిరా మహి ళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూ య(సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, విద్యా శాఖ కమిషనర్ యోగితారాణా, పంచాయతీరాజ్ కమిషనర్ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడు తూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా చేపట్టే కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రెండు మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, మహిళా శక్తి భవనాల నిర్మాణా లకు స్థలాలను ఎంపిక చేసి పనులు ప్రారంభించి నవంబరు 30లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను కుట్టిస్తున్నామని తెలిపారు. పాఠశాలల పునఃప్రారంభం లోపే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతీ జిల్లాలో పెట్రోల్ బంక్‌ల నిర్వహణకు స్థలాలు ఎంపిక చేసి అయిల్ కంపెనీలతో ఒప్పందం చేసుకో వాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చే ర్పించి, గర్భిణులు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 45,293 యూనిఫాంలకు గాను 36,000 యూనిఫాంలు సిద్ధం చేశామని, మిగితా యూనిఫాంలను మూడు రోజుల్లో పూర్తిచేసి పాఠశాల ల పునఃప్రారంభం రోజు విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో మహిళా శక్తి భవనం కోసం స్థలాన్ని ఎంపిక చేసి పనులు ప్రారంభించా మని వివరించారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్‌బంక్‌లు ఏర్పాటుకు ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాల్లో స్థలాన్ని ఎంపిక చేసి భారత్ పెట్రోలియం కంపెనీతో త్వరలో ఒప్పందం పూర్తి చేసుకుంటామని తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు అ?ధికారి రామకృష్ణ, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్
# ప్రక్రియ పూర్తి చేయాలి

**ఆసిఫాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను ఈ నెల 25 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సూచించారు సోమవారం హైదరాబాద్‌లోని చీఫ్ ఎలక్టోర్రల్ అధికారి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఓటరు జాబితా సవరణ, బూత్ స్థాయి అదికారుల నియామకం, గుర్తింపు కార్డుల జారీ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. 1200 ఓటరు దాటిన పోలింగ్ కేంద్రాల్లో సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం అవసరమైన భవనం, ప్రదేశం, బూత్ స్థాయి అధికారుల నియామక ప్రక్రియను ఈ నెల 25 లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్, ఆసిఫా బాద్ నియోజక వర్గాల్లో 1200 మంది ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 30 వరకు ఉన్నాయ ని రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. రెండు నియోజకవర్గాల్లో 678 మంది బూత్‌స్థాయి అధికారులు పనిచేస్తున్నారని 68 మంది బూత్‌స్థాయి అధికారుల సూపర్‌వైజర్లు పనిచేస్తున్నారని మిగితా అధికారుల ఖాళీలను త్వరగా భర్తీ చేస్తామన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

**ముథోల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
విద్యుత్ షాక్ తగిలి ఒకరు మృతి చెందిన ఘటన భైంసా పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... మండలానికి చెందినటువంటి డి.చంద్రకాంత్ గత కొన్ని ఏండ్లుగా పట్టణంలోని రాహుల్ నగర్‌లో నివాసం ఉంటున్నాడని, పట్టణంలోని ఓ ప్యాక్టరీలో విద్యుత్ ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్ననీ పేర్కొన్నారు. సోమవారం విద్యుత్ ప్రమాదం సంభవించడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడనీ పేర్కొన్నారు. డెడ్ బాడీ నీ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.ప్రమాదం ఎలా జరిగింది..! ఏంటి అన్న



విషయాలు పూర్తి సమాచారం పోలీసులు దర్యాప్తులో తెలియనుంది.

# పాత్రికేయులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి



**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా వార్తలు రాసిన పత్రికలపై అక్కడి పోలీసులు పెట్టిన కేసులను ఎత్తివేయాలని నిర్మల్ పాత్రికేయులు డిమాండ్ చేశారు. సోమవారం నిర్మల్ పట్టణంలో కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు టియుడబ్ల్యూయు(ఐజేయు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, యూనియన్ నాయకులు పూసల పోశెట్టి, గుమ్ముల అశోక్, యోగేష్ శర్మ, కూన రాజు, కైలాష్, రామొల్ల రాజేశ్వర్, జల్ద మనోజ్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్‌లో
# దురుగాలులు బీభత్సం

**ఆదిలాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉదయం నుంచి తీవ్ర ఎండవేడిమితో ఇ బ్బందులు పడ్డ ప్రజలకు సాయంత్రం సమయంలో ఒక్క సారిగా ఆకాశం మేఘావృతమైంది. భారీగా గాలులు వీస్తూ దుమ్ములేవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ఈదురుగాలులతో పలుచోట్ల ఇళ్ల పైకప్పులు లేచిపో యాయి. పట్టణంలోని పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి పోయి రోడ్ల పైన పడ్డాయి. దీంతో వాహనదారుల రాకపో కలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు స్థానిక కేంద్ర విద్యాలయ సమీపంలో ఓ ఆటోపై కరెంట్ స్తంభం పడింది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

# పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్

**లక్షెట్టిపేట, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేట పట్టణంలోని వంధ రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఆదే శాల మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ పరంగా టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు పట్టణ ప్రజలు హెల్త్ క్యాంపును వినియోగించుకున్నారు. ఈ కార్య క్రమంలో, మున్సిపల్ మేనేజర్ తోకల రాజశేఖర్ శానిటే షన్ ఇన్స్పెక్టర్ బాల్క నరేష్. టిఎంసి శంకరయ్య రాకేష్. వేణు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి స్పాట్ అడ్మిషన్లు

**ఆదిలాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలం గాణ గిరిజన సంక్షేమ పురుషులు డిగ్రీ కళాశాలలో మిగి లిన సీట్ల భర్తీకై ఈనెల 10 నుంచి స్పాట్ అడ్మిషన్లు నిర్వ హిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శివకృష్ణ తెలిపారు. స్పాట్ కౌన్సి లింగ్ కు హాజరయ్యే విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఫోటోలు, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని సూచిం చారు. బిఎ (హెచ్‌ఐపి), బీకాం (సీఏ), ఎంపీసీఎస్, డాటా సైన్స్, బిజెడ్సీ, గ్రూపులలో గిరిజన విద్యార్థులకు సీట్లు ఉన్నాయన్నారు.

# ఆర్టీసీ మరుగుదొడ్లలో మత్తు పదార్థాలు

### పెడదోవ పడుతున్న యువత..?
### నియంత్రణ అవసరమంటున్న స్థానికులు..

**ఖానాపూర్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణ మరుగుదొడ్లలో బోన్ ఫిక్స్ మత్తు పదార్థాల ఆచూకీ కలకలం రేపింది. పట్టణం నడిబొడ్డులో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ మరుగుదొడ్లలో ఈ ప్యాక్ లు విరివిగా కనిపించడం స్థానికులను కలవరానికి గురిచేస్తోంది. ఈ బోన్ ఫిక్స్ పదార్థాన్ని గుర్తు తెలియని వారు మత్తు పదార్థంగా వినియోగిస్తున్నారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా బస్టాండ్‌లో వేల మంది ప్రయాణికులు, స్త్రీలు, పురుషులు ప్రయాణిస్తుంటారని వీటిని మత్తు పదార్థంగా వినియోగించిన వారితో సమస్యలు తలెత్తే పరిస్థితి



ఉంటుందని స్థానికులు, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మేస సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది, పర్యవేక్షణ, సీసీ కెమె రాలు ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు.



## రాజమౌళి 'SSMB29'కు నో చెప్పిన స్టార్ హీరో!

మహేశ్ బాబు - రాజమౌళి 'SSMB29' సినిమా షూటింగ్ పరుగులు పెడుతుంది. ఇటీవల ఈ చిత్రాన్ని పట్టాలెక్కించిన జక్కన్న ఓవర్‌స్పీడ్‌తో దూసుకుపోతున్నాడు. ఈ మూవీలో మహేశ్ బాబు సరసన గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న 'SSMB 29' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి సోషల్ మీడియాలో తరచూ ఏదో ఒక అప్డేట్ వైరల్ అవుతూనే ఉంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో అప్డేట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పాన్ వరల్డ్ మూవీలో పాత్ర కోసం మేకర్స్ ఓ స్టార్ హీరోను అప్రోచ్ అయ్యారని.. కానీ అతడు దానికి నో చెప్పాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఇదే న్యూస్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో స్టార్ హీరో విక్రమ్‌ను ఓ పాత్ర కోసం మేకర్స్ ఎంపిక చేశారని.. కానీ అది విలన్ పాత్ర కావడంతో అతడు నో చెప్పారని సమాచారం. దీనిపై చర్చలు కూడా జరిగాయని.. కానీ విక్రమ్ విలన్ పాత్రలు చేయకూడదని నిర్ణయించుకోవడంతో రిజెక్ట్ చేశాడని టాక్ వినిపిస్తోంది. దీంతో అతడి స్థానంలో పృథ్వీ రాజ్ సుకుమారన్‌ను తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. సినిమాకు సంబంధించిన మేకర్స్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాకపోయినా.. లీక్స్ మాత్రం వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇటీవలే ఒడిశా షెడ్యూల్ నుంచి లీకైన మహేష్, పృథ్వీరాజ్ సుకుమారన్ సీన్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో జక్కన సీరియస్ యాక్షన్ తీసుకున్నారు. సెట్స్‌లో మొబైల్ ఫోన్‌ల వాడకంపై కఠినమైన నియమాలను అమలు చేశారు. ప్రధాన నటులు మహేష్, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా ఈ షెడ్యూల్ లో పాల్గొన్నారు.





## 'టాక్సీవాలా' బ్యూటీ గ్లామర్ షో!

'టాక్సీవాలా' బ్యూటీ ప్రియాంక జవాల్కర్ నెట్టింట గ్లామరస్ ఫొటో షూట్ షేర్ చేసింది. వైట్ షర్ట్, లో ఈ బ్యూటీ ఫోజులు మతిపోగొడుతున్నాయి. పిక్స్ పై మీరూ ఓ లుక్కేయండి. యంగ్ బ్యూటీ ప్రియాంక జవాల్కర్ సినిమాల్లో ఎక్కువగా కనిపించకపోయినా.. మీడియాలో తరచూ గ్లామరస్ ఫొటోలతో నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ వైట్ టీ షర్ట్- డెనిమ్ జీన్స్ లో కుర్రకారును మంత్రముగ్దులను చేసింది. షర్ట్ పై బటన్ తీసేసి ఫొటోలకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆ తర్వాత తెలుగులో ఎస్. ఆర్ కల్యాణ మండపం, టిల్లూ స్క్వేర్, మ్యాడ్ స్క్వేర్ సినిమాల్లో మెరిసింది. గమనం సినిమాలో ఈ బ్యూటీ నటనకు ఉత్తమ సహాయ నటిగా ఫిల్మ్ ఫెయిర్ అవార్డు వరించింది. సోషల్ మీడియాలో ఎల్లప్పుడూ ఫుల్ యాక్టీవ్ కనిపించే ఈ ముద్దుగుమ్మకు 2 మిలియన్ పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పటి వరకు తన ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడని ఈ భామ .. మంచి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది.




## 'థగ్ లైఫ్' వసూళ్లకు బ్రేక్..

భారీ అంచనాలతో పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన కమల్ హాసన్ 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ వద్ద ఇబ్బందులు పడుతోంది. తొలి వారాంతంలో దేశీయ బాక్సాఫీస్ వద్ద రూ. 50 కోట్లు కూడా సాధించలేకపోయింది. సాక్నిల్క్ నివేదిక ప్రకారం జూన్ 5న విడుదలైన ఈ చిత్రం.. నాలుగు రోజుల ప్రారంభ వారాంతంలో దేశవ్యాప్తంగా రూ. 36.52 కోట్ల మాత్రమే సాధించింది. సినిమా పై మిశ్రమ స్పందనలు వెలువెత్తడం.. వసూళ్ల పై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. గత 5 సంవత్సరాల కమల్ కెరీర్ లో అత్యల్ప ప్రారంభ వసూళ్లు సాధించి చిత్రం ఇదే అని చెప్పవచ్చు. గతేడాది విడుదలైన 'ఇండియన్ 2' దేశీయ బాక్సాఫీస్ వద్ద దాని మూడు రోజుల ప్రారంభ వారాంతంలో రూ. 69.15 కోట్లు సాధించగా.. అంతకముందు వచ్చిన విక్రమ్ మూడు రోజుల్లో రూ. 110.8 కోట్ల వసూళ్లు సాధించింది. మొదటి రోజు వసూళ్లు ఆశాజనకంగా మొదలైనప్పటికీ.. క్రమంగా తగ్గుముహం పట్టాయి. ఆదివారం ఈ చిత్రం దేశవ్యాప్తంగా కేవలం రూ. 6.12 కోట్లు వసూలు చేసింది. దీంతో ఇకపై వసూళ్లకు బ్రేక్ పడనుందా? లేదా మళ్ళీ పుంజుకునే అవకాశం ఉందా? అనే చర్చ్ జరుగుతోంది. ముఖ్యంగా హిందీ బెల్ట్ లో ఈ సినిమా బాగా ఇబ్బంది పడుతోంది. హిందీలో మొదటి రోజు కేవలం రూ. 65 లక్షలు సాదించగా.. రెండవ రోజు వసూళ్లు మరింత పడిపోయాయి. రెండవ రోజు రూ. 30 లక్షలు సాధించింది. ఆ తర్వాత శనివారం 24 లక్షలు మాత్రమే వసూలు చేసింది. ఈ గణాంకాలు ఉత్తర భారతదేశంలో 'థగ్ లైఫ్' విఫలమైందని స్పష్టంగా చూపిస్తున్నాయి. వందల కోట్ల నిర్మాణ విలువలు, భారీ బడ్జెట్ ఉన్నప్పటికీ.. బలమైన కంటెంట్ లేకపోతే విజయం సాదించడం కష్టమని ఈ సినిమా ఫలితాలు చెప్పకనే చెబుతున్నాయి. గ్యాంగ్ స్టార్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో కమల్ హాసన్, సిలంబరసన్, త్రిష కృష్ణన్, ఐశ్వర్య లక్ష్మి, అశోక్ సెల్వన్, నాజర్ వంటి స్టార్ కాస్ట్ నటించారు.

## పోడు రైతులపై వేధింపులు ఆపాలి

**కాగజ్‌నగర్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
సిర్పూరు నియోజకవర్గంలో పోడు రైతులను అటవీ శాఖ అధికారులు వేధిస్తున్నారని, వెంటనే ఆపాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు(పీసీసీఎఫ్) డాక్టర్ సువర్ణకు సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిర్పూరు నియోజకవర్గంలో ప్లాంటేషన్ పేరిట అటవీ శాఖ అధికారులు పోడు రైతులను వేధిస్తున్నట్లు తెలిపారు. పోడు భూముల్లో మొక్కలు నాటుతామని పోడు పనులను అడ్డుకుంటున్నట్లు వివరించారు. అనంతరం పీసీసీఎఫ్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎల్ములే మల్లయ్య, అంకులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఒకరికి తీవ్ర గాయాలు

**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని అక్కాపూర్ 220 కేవీ సబ్ స్టేషన్‌లో సోమవారం విద్యుత్ షాక్‌తో దేవన్న అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఉదయం 11 విద్యుత్యోగి దేవన్న ఎల్సి తీసుకొని మరమ్మత్తులు చేస్తుండగా ఒక్కసారిగా సప్లై కావడంతో విద్యుత్ షాక్ గురై కింద పడిపోయారు. తీవ్రగాయాలు కావడంతో ఆయనను వెంటనే నిర్మల్ పట్టణంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు సందర్శించి విచారణ జరుపుతున్నారు.

## పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

**ఆదిలాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఎకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నా రు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన లబ్దిదారులకు అం దించారు. మొత్తం రూ.1.37 లక్షల విలువ గల 3 చెక్కుల ను నేరుగా లబ్దిదారులకు అందించారు. ఆదిలాబాద్ పట్టణంలోని భూక్తపూర్ కాలనీకి చెందిన సునీత జాడె కి 60 వేల చెక్కు, సుందరయ్య నగర్ కి చెందిన కేశవ్ కి 17,500 చెక్కు, మావల మండల కేంద్రలోని ప్రమోద్ కుమార్‌కి 60 వేల చెక్కును వారి నివాసాలకు వెళ్లి అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బండారి సతీష్, లోక ప్రవీణ్ రెడ్డి, దాసరి ఆశన్న,ఎం.ఏ షకీల్, రఫీక్, ఎల్మ రాంరెడ్డి,సాయబ్ రావు, దొగ్గలి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ పట్టాభిషేకం

**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
శివాజీ చౌక్‌లో సోమవారం శివాజీ పట్టాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేవాసమితి వ్యవస్థాపకుడు మెడిసెమ్మె రాజు, అయ్యన్నగారి భూమయ్య, ఘనష్యం శంకర్ రావ్, డాక్టర్ మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన 100 డయల్

**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ఇంట్లో భార్యాభర్తల గొడవ కారణంగా భర్త ఇంట్లో నుంచి కోపంగా వెళ్లి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పడంతో భార్య స్పందించి పోలీస్ కాల్ 100కు డయల్ చేయడంతో వారు ఆ వ్యక్తిని కాపాడారు. సారంగాపూర్ మం డలంలోని చించోలి(బి ) గ్రామానికి చెందిన గట్టు నరేష్ శనివారం రాత్రి 8:00 గంటల సమయంలో భార్యతో గొడవ పడి పురుగు ల మందు డబ్బా తీసుకుని ఇంటి నుండి బయటకు వెళ్ళాడు, దీంతో తన భార్య గట్టు జ్యోతి 100 నంబర్‌కు ఫోన్ చేసి విషయం తెలుపగా, వెంటనే బ్లూ కోర్టు విధి నిర్వహణలో ఇద్దరు కానిస్టేబుల్స్ ఊరు శివారు అంతా వెతికి చివరకు ఫోన్ లొకేషన్ ద్వారా ఆ వ్యక్తిని గుర్తించి అతని వద్ద ఉన్న మందు డబ్బాను లాక్కొని, ఇంటికి తీసుకెళ్లారు.

# మావోయిస్టు పెద్దన్నా.. నీకు మరణం లేదన్నా

**అడవిలో నేల రాలిన ఎర్ర మందారానికి అశ్రు నయనాలతో కన్నీటి వీడ్కోలు - ముగిసిన మావోయిస్టు అగ్రనేత అడెల్లు అంత్యక్రియలు**





**ఆదిలాబాద్ ప్రతినిధి, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత మైలారపు ఆడెల్లు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్కౌంటర్‌లో మృతి చెందాడు. స్వగ్రామమైన పొచ్చేర గ్రామంలో సోమవారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. దాదాపు 30 ఏళ్ల క్రితం ఇంటిని విడిచి అడవి బాట పట్టిన అడెల్లు మృతదేహన్ని కడసారి చూసేందుకు వివిధ జిల్లాలు, గ్రామాల నుండి అభిమానులు మావోయిస్టు సానుభూతిపరులు, వందలాది ప్రజలు భారీగా తరలి వచ్చారు. పౌర హక్కుల సంఘాల నేతలు పార్థివ దేహం పై ఎర్ర జెండాను కప్పి పూలమాలలు వేసి భాస్కర్ అమర్ రహే అంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి కగార్ ఆపరేషన్ ను వెంటనే నిలిపివేయాలని అన్నారు. అంతిమ యాత్రలో ఆదివాసీలపై,మావోయిస్టులపై హత్యాకాండను ఆపాలంటూ ఫ్లాకార్డులను ప్రదర్శించారు. అడెల్లు అభిమానులు ఎర్రజెండాలను చేతబూని అంతిమయాత్రలో పాల్గొన్నారు. పౌర హక్కుల సంఘాల నేతలు మావోయిస్టు సానుభూతిపరులు, కళాకారులు విప్లవ గీతాలను ఆలపిస్తూ అంతిమ యాత్రలో ముందుకు సాగారు. ఆపరేషన్ కగార్ పేరిట సాగిస్తున్న హత్యాకాండ ను వెంటనే ఆపాలి అని శాంతి చర్చల కమిటీ కరపత్రాలను పంచారు. ఈ అంతిమయాత్ర నాలుగు గంటల పాటు కొనసాగింది. అనంతరం అడెల్లు మృతదేహానికి ఆయన సోదరుడు అయిన పెద్ద అడేల్లు చితికి నిప్పంటించారు. ప్రజా సంఘాల నేతలు మాజీ మావోయిస్టులు సానుభూతిపరులు,విప్లవ రచయితలు, గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు. అంతిమయాత్రను సివిల్ డ్రెస్సుల్లో ఉన్న ఇంటెలిజెన్స్ పోలీసులు నిశితంగా పరిశీలించారు.

**ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులను పొట్టన పెట్టుకోవడం సరికాదు : బోథ్ ఎమ్మెల్యే**
మండలంలోని పొచ్చేర గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత మైలారపు అడెల్లు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్కౌంటర్ లో మృతి చెందాడు. వారి అంతఃక్రియలు సోమవారం ఆయన స్వగ్రామం పొచ్చేర లో నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అంతక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతక్రియలకు రూ.పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టన పెట్టుకోవడం సరికాదని వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అడెల్లు కుటుంబానికి ప్రభుత్వం తరఫున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డితో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# 'వాళ్లతో ఇక నాకు పనిలేదు'

**కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు సంచలన నిర్ణయం**
**కార్యకర్తలే నా బలం బలగం**



**మంచిర్యాల, జూన్ 9 (ప్రభాత సమాచారం)**
మంత్రి పదవి ఆశించి భంగపడ్డ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ప్రేమ్ సాగర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు. కట్టె కాలే వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా.. పదవుల కోసం పార్టీలు మారే వ్యక్తిని కాదు అని సంచలన ప్రకటన చేశారు. ఏ పార్టీలో అయినా నిరాశ, అసంతృప్తులు కామన్ అని అన్నారు. నా నియోజకవర్గంలో ఎవరి ఆధిపత్యం చెల్లదు.. మంచిర్యాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత నాది అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అయినా, పార్టీలో అయినా సీఎం రేవంత్ రెడ్డి ఒక్కడే తనకు బాస్ అని ప్రకటించుకున్నారు. మిగిలిన వారితో తనకు పనిలేదని చెప్పారు. పదవులు వచ్చాయని ఇష్టానుసారం ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోం అని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. నా కార్యకర్తలపై ఈగ వాలినా వదిలిపెట్టను అని కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, కొత్త మంత్రుల పేర్లు అనౌన్స్ కాగానే.. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావులను కన్విన్స్ చేశారు. రాబోయే రోజుల్లో అవకాశం దక్కుతుందని చెప్పడంతో అసంతృప్తి వీడారు.

**లక్షెట్టిపేట :** కార్యకర్తలే నా బలం బలగం వారి కోసం నా రక్తం చివరి బొట్టు వరకు శ్రమిస్తానని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. సోమవారం పట్టణంలో నూతనంగా నిర్మించిన కళాశాల భవనం, ఆసుపత్రి భవనాలను పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... నాకు పదవులు డబ్బు ముఖ్యం కాదని కార్యకర్తల బాగోగులు చూడడమే నాకు ముఖ్యమని ఈ ప్రాంత అభివృద్ధి నా కళ అని కావున ఈ రెండింటి కోసమే నేను కృషి చేస్తానన్నారు. మంత్రి పదవిని ఆశించామని కానీ సమీకరణాల వలన తనకు దక్కలేదని తనకు ఎటువంటి అసంతృప్తి లేదని అధిష్టానం న్యాయం చేస్తుందనే నమ్మకం ఉందని రెండు వారాలలో ఏదో ఒకటి తేలుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధిష్టానం తనకు న్యాయం చేస్తుందని నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ కళాశాల భవనం జూన్ 12 తారీఖున ప్రారంభిస్తామని ప్రభుత్వ ఆసుపత్రి సైతం త్వరలోనే ప్రారంభిస్తానని దీనితో ఈ ప్రాంత ప్రజలకు విద్యా, వైద్య సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ చైర్మన్ కోట్నాక తిరుపతి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్ల నాగభూషణం, డిసిసి ఉపాధ్యక్షుడు చింత అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కష్టపడండి.. స్థానిక ఎన్నికల్లో

# సత్తా చాటుదాం..!

- సన్నాహక సమావేశంలో దిశా నిర్దేశం చేసిన ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్
- పాల్గొన్న ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ కాంగ్రెస్ శ్రేణులు



**ఉట్నూర్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ శ్రేణులు ఐక్యమత్యంతో పనిచేయాలని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెల్లాలని టిపీసీసీ పరిశీలకులు రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యకర్తలు బాగా కష్టపడి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్‌లో నిర్వహించిన సంస్థాగత నిర్మాణ సన్నాహాక సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశానికి ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాలకు చెందిన కార్యకర్తలు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ



పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ 10ఏళ్ళు అధికారంలో ఉండి గ్రామాల్లో ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలోనే ప్రజల అవసరరాల మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందన్నారు. నాడు కడెం ప్రాజెక్టుకు గ్రీసుకు డబ్బులు ఇవ్వలేదని, తూతూ మంత్రంగా పనులను చేసి కడెం ప్రాజెక్టును డేంజర్లో తీసుకెల్లారని, ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన కొన్ని రోజులోనే 9 కోట్ల 46 లక్షలు మంజూరు చేసి, ప్రాజెక్టు ను కాపాడిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని అన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కలలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**నర్సాపూర్(బి)లో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఉట్నూర్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రతి పేద వాడి కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ...అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్ (బి) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. పేదోడి సొంతింటి కలలను సాకారం చేయడంలో ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం పాటు పడుతోందని అన్నారు. మనిషి తన జీవితంలో ఇళ్లయినా కట్టి చూడాలి లేదంటే పెళ్ళి చేసి చూడాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈశ్వర్ నగర్ నుండి గొట్టి గ్రామం వరకు రోడ్డు రెనివల్ కోసం కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభమైతాయన్నారు. గ్రామాల్లో త్రాగు నీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని, బోర్ వెల్ వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో ఈదురుగాలుల బీభత్సం

**ఆదిలాబాద్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఒక్కసారిగా ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రత నెలకొన్న క్రమంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులొచ్చా యి. స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీల ప్రారంభోత్సవం నిర్వహించగా, ఈ కార్యక్రమంపై ఈదురుగాలుల ప్రభావం పడింది. వేగవంతమైన గాలులకు టెంట్లు కొట్టుకుపోయాయి. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్‌తో పాటు కార్యక్రమ నిర్వాహకులు, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డికి ప్రమాదం తప్పింది. స్టేజి కింద కుర్చీ లో కూర్చొని ఉండగా ఒక్కసారిగా ఈదురుగాలులు బలంగా వీయడంతో పక్కనే ఉన్న విద్యుత్ లైట్ స్టాండ్ గాలికి పడిపోతుండగా భద్రతా సిబ్బంది ఎంపీపై పడకుండా పట్టుకున్నారు. సుమారు పది నిమిషాల పాటు స్టేడియంలోనే ఈదురుగాళ్ల మధ్య ఎంపీతోపాటు నిర్వాహకులు నిలిచుండిపోయారు.





## టిపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మంత్రులను కలిసిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్, జూన్ 9 (ప్రభాత సమాచారం)**

నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ లను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

